సాక్షి అన్నమయ్య జిల్లా

గురువారం । 9 । మే । 2024



బాబును నమ్మితే పథకాలు గల్లంతు

చంద్రబాబును నమ్మి ఓటేస్తే సంక్షేమ పథకాలు గల్లంతవుతాయని, అభివృద్ధి, సంక్షేమం కోసం వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే కొరముట్ల అన్నారు. - 8లో



అకాల వర్షం..అపార నష్టం

జిల్లా వ్యాప్తంగా మంగళవారం రాత్రి కురిసిన బలమైన ఈదురు గాలులతో కూడిన వానకు పంటలు దెబ్బతిన్నాయి. అధికారులు పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారు. - 8లో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.150	రూ.190
రెండోరకం	రూ.100	రూ.140



మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 362 మెట్రిక్ టన్నులు

పట్టుగూళ్ల ధరలు (రూ.లో)

రకం	కనిష్టం	గరిష్టం
బైవోల్టిన్	400	400
సీబీ	-	-



మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు: 26.840 కిలోలు

న్యూస్‌రీల్

సీఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

రాజంపేట టౌన్: రాజంపేట పట్టణంలో గురువారం జరిగే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక జీఎంసీ కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆకేపాటి మాట్లాడారు. సీఎం ప్రవేశ పెట్టిన పథకాల వల్ల ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని, అందువల్ల ప్రతి ఒక్కరు సీఎం రాజంపేటకు వస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు నాయకులు, కార్యకర్తలు రక్షక భటుల్లా సీఎం సభను జయప్రదం చేసేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి మురళీరెడ్డి, నార్త్ అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పండుగాయల రత్నాకర్, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జెనుగు కృష్ణారావుయాదవ్, శ్రీశైలం ఆలయ బోర్డు మెంబర్ బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, జేసీఎస్ కన్వీనర్ వడ్డే రమణ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ దండు గోపి, వక్ఫ్‌బోర్డు మాజీ డైరెక్టర్ జాహీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ పాలిసెట్‌లో జిల్లాలో 84.69 శాతం ఉత్తీర్ణత

రాయచోటి టౌన్: రాష్ట్ర సాంకేతిక విద్య కమిషనర్ సి. నాగరాణి బుధవారం విడుదల చేసిన ఏపీ పాలిసెట్ ఫలితాల్లో అన్నమయ్య జిల్లాలో 84.69 శాతం ఉత్తీర్ణులైనట్లు రాయచోటి పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ శివశంకర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4371 మంది పరీక్షలు రాయగా వారిలో 3701 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఉత్తీర్ణత శాతం 84.69 శాతంగా నమోదైందన్నారు. ఉత్తీర్ణులైన వారిలో బాలురు 2076 మంది ఉండగా, బాలికలు 1626 మంది ఉన్నారని తెలిపారు. కళాశాలలో చేరేందుకు కౌన్సెలింగ్ ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

హజ్ యాత్రికుల వ్యాక్సినేషన్ పరిశీలన



వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీపీఎంఓ డాక్టర్ రియాజ్ బేగ్

రాయచోటి అర్బన్: జిల్లా కేంద్రమైన రాయచోటిలో హజ్‌యాత్రికులకు కొనసాగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని డీపీఎంఓ రియాజ్ బేగ్ డీఎస్ఎంఓ విష్ణువర్దన్‌రెడ్డితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీఎంఓ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈనెల 8,9 తేదీలలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక టీకాల బృందాన్ని రాయచోటి ప్రాంతీయ వైద్యశాలలో నాలుగు బృందాలతో నిర్వహిస్తున్నామన్నారు. నాలుగు బృందాల పనితీరును డాక్టర్ సునీత పర్యవేక్షిస్తారన్నారు. రాయచోటి శిబిరంలో 120 మంది హజ్‌యాత్రికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి టీకాలు వేస్తున్నారన్నారు. రెండో శిబిరం మదనపల్లెలోని జిల్లా ప్రధాన వైద్యశాలలో డీఈఐసీ కేంద్రంలో డాక్టర్ శ్రీధర్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారని చెప్పారు.

అభివృద్ధికి కేరాఫ్ నాడు రాజన్న..నేడు జగనన్న

నేడు రాజంపేటకు సీఎం వైఎస్ జగన్ రాక

- దివంగత సీఎం వైఎస్సార్ పాలనలో శాశ్వత అభివృద్ధి
- రాజంపేట అభివృద్ధికి తనయుడు మరింత తోడ్పాటు
- జగనన్న పాలనలో మారిన ఊర్లు
- పల్లె ముంగిటకే సర్కారీ సేవలు
- రాజంపేటకు అన్నమాచార్య యూనివర్సిటీ మంజూరు



సీఎం వైఎస్ జగన్ పాలనలో ఏర్పాటైన వంద పడకల ప్రాంతీయ వైద్యశాల (ఇన్‌సెట్) వైఎస్సార్ చేతుల మీదుగా ఆవిష్కరించిన 108 అడుగుల అన్నమయ్య విగ్రహం(ఫైల్)





రాజంపేట నియోజకవర్గ ప్రజల హృదయాల్లో అభివృద్ధితో చెరగని ముద్ర వేసుకున్నారు దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి. ఇప్పుడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజంపేట అభివృద్ధికి మరింత తోడ్పాటును అందించారు. రాజంపేటతో రాజన్నకు చెరిపేయలేని అనుబంధం పెనవేసుకుని ఉందనేందుకు ఇక్కడి వారిలో ఉన్న అంతులేని అభిమానం నిదర్శనంగా నిలుస్తోంది. ఆ అభిమానం నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై కొనసాగుతోంది. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి కాగానే రాజంపేట నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నడుం బిగించారు. ఈ క్రమంలోనే రాజంపేట–రాయచోటి మార్గంలో రూ.20కోట్లతో ఆర్‌ఓబీ, రూ.7కోట్లతో చెయ్యేరు నదిపై బాలరాచపల్లె వద్ద హైలెవెల్ వంతెన, రాజంపేట పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మార్చేందుకు రూ.100 కోట్ల నిధులు విడుదల చేశారు. రూ.30 కోట్లతో అన్నమయ్య జలాశయం నుంచి పట్టణానికి రూ.30 కోట్లపైగా భారీ మంచి నీటి పథకం ఏర్పాటు చేశారు. ఇవన్నీ ఇప్పుడు కళ్లెదుట కనిపిస్తున్నాయి. ఒంటిమిట్ట, నందలూరు, తాళ్లపాక, అత్తిరాల చరిత్రాత్మక ప్రదేశాలను పర్యాటకపరంగా అభివృద్ధి చేశారు. 108 అడుగుల అన్నమయ్య విగ్రహం ఏర్పాటు చేశారు. రూ.500 కోట్ల నిధులు ఇచ్చి సోమశిల ముంపుబాధితుల కన్నీళ్లు తుడిచారు.

నేడు తనయుడు సీఎం వైఎస్ జగన్ పాలనలో..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్నమయ్య డ్యాం పునర్ నిర్మాణానికి రూ.635 కోట్ల వ్యయం కేటాయింపులు జరిగాయి. నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలో రూ.21కోట్ల వ్యయంతో కార్పొరేట్ తరహాలో వందపడకల ఆసుపత్రి నిర్మాణం జరిగింది. దక్షిణాదిలో అతి పెద్దవైష్ణవ ఆలయం అయిన నందలూరు సౌమ్యనాథాలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానంలోకి విలీనం చేశారు. పింఛా డ్యాం పునర్‌నిర్మాణానికి రూ.80కోట్లతో పనులు పూర్తి కావచ్చాయి. ఇప్పటికే లెఫ్ట్‌కెనాల్ పూర్తిచేశారు. నియోజకవర్గంలో 75 ఆర్‌బీకేలకు రూ.13.01 కోటి వ్యయం చేశారు. రాజంపేటలో అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 74 సచివాలయాలు రూ.29 కోట్లు వ్యయం చేసి, 1241 మంది వలంటీర్లతో ప్రజల ముంగిటకే సేవలందించారు. విద్యావ్యవస్థ విషయంలో 425 ప్రభుత్వ పాఠశాలలు ఆధునీకరణకు రూ.రూ.52,26,8000 కోట్లు వ్యయం చేశారు. అంగన్‌వాడీల వ్యవస్థకు సంబంధించి 374 అంగన్‌వాడీలు, 153 మినీ అంగన్‌వాడీలకు రూ.258 సొంత భవనాలను నిర్మించారు.

నేడు రాజంపేటలో ఎన్నికల ప్రచార సభకు సీఎం వైఎస్ జగన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజంపేటకు గురువారం మధ్యాహ్నం 3 గంటలకు రానున్నారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు రోడ్డులో ఎన్నికల ప్రచార సభ ఉంటుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం తెలిపారు.

నియోజకవర్గంలో నవరత్నాల ఫలితాలిలా..

పథకం	లబ్ధిదారులు	లబ్ధి(కోట్లలో)
అమ్మఒడి	35659	1419021696
వసతి దీవెన	18308	215584107
విద్యాదీవెన	19991	540479491
రైతు భరోసా	33004	1601496050
సున్నా వడ్డీ	8606	23181040
క్రాప్ ఇన్స్యూ	1178	118097091
ఇన్‌పుట్ సబ్సిడీ	5631	44615717
మత్స్యకార భరోసా	1	40000
వైఎస్సార్ సున్నావడ్డీ	51581	257025658
వైఎస్సార్ పెన్షన్ కానుక	44950	4143762000
వైఎస్సార్ చేయూత	15326	720634500
వైఎస్సార్ ఆసరా	38446	1084022142
వైఎస్సార్ బీమా	686	103735000
కాపునేస్తం	2401	79335000
వైఎస్సార్ నేతన్న నేస్తం	2324	188544000
జగనన్న చేదోడు	2077	44560000
వైఎస్సార్ వాహనమిత్ర	2190	56130000
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	7760	54063375
కళ్యాణమస్తు తోఫా	76	5825000
హౌసింగ్	8026	832681509
జగనన్నతోడు	7181	3441089
నాన్ డీబీటీ		
జగనన్నతోడు (లోన్స్)	11572	215459068
జగనన్న గోరుముద్ద	19430	192493010
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	6056	113428880
జగనన్న విద్యాకానుక	19609	139263118
ఇళ్ల స్థలాలు	12350	1554250000
ట్యాబ్స్	2584	156388987
పీడీఎస్ రైస్	81835	1787603740

రాజంపేట వాసుల గుండెల్లో వైఎస్ జగన్‌కు చెరగని అభిమానం



రాజంపేట వాసుల గుండెల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే చెరగని అభిమానం ఉంది. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో పులివెందుల తర్వాత రాజంపేట అభివృద్ధిలో రెండో స్థానంలో నిలిచింది. ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పల్లెసీమలకే ప్రభుత్వ పాలనను తీసుకెళ్లారు. ఊర్లు మారిపోయాయి. రాజంపేటకు అన్నమాచార్య యూనివర్సిటీ మంజూరు చేశారు.

–పీవీ మిథున్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి, రాజంపేట

వైఎస్సార్ తనయుడికి అండగా నిలిచే నియోజకవర్గం రాజంపేట



దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచే నియోజకవర్గం ఏదీ అంటే రాజంపేట అని చెప్పవచ్చు. రూ.20కోట్లతో రాజంపేట పెద్దాసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందించేలా నిర్మించారు. తప్పకుండా రెండోసారి సీఎంగా వైఎస్ జగన్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాజంపేటకు రింగ్‌రోడ్డు, జీఎన్ఎస్ఎస్ కెనాల్స్ పూర్తి ,నందలూరులో భారీపరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరనున్నాను.

–మేడా రఘునాథరెడ్డి, రాజ్యసభ సభ్యుడు, రాజంపేట

రాజంపేట అంటే ఎనలేని అభిమానం



రాజంపేట అంటే వైఎస్సార్‌కు ఎనలేని అభిమానం. అందుకే నేను డీసీసీ అధ్యక్షునిగా ఉన్నప్పుడు సీఎం హోదాలో నియోజకవర్గ కేంద్రమైన రాజంపేట పట్టణం అభివృద్ధికి పులివెందుల తర్వాత పెద్దగా ప్రాధాన్యత ఇచ్చారు. రాజంపేట వాసులు రాజన్నను ఆయన బిడ్డ సీఎం వైఎస్ జగన్‌ను ఎన్నటికీ మరువలేరు. వైఎస్సార్‌సీపీ రెండోసారి అధికారంలోకి రాగానే రాజంపేట అభివృద్ధి విషయంలో ఉన్నత స్థానంలో ఉంటుంది.

–ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి, రాజంపేట

రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీదే అధికారం

- జగన్ సంక్షేమ పాలన కు అండగా ప్రజలు నిలవాలి
- ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిలు



ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిలకు గజమాలతో స్వాగతం పలుకుతున్న స్థానికులు

రాయచోటి: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ రెండోమారు అధికారంలోకి వస్తుందని రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం రాయచోటి మండలం, యండపల్లె గ్రామంలో బోయనపల్లెలోని స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి నివాసంలో వారు పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా, అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ఐదేళ్లపాటు పాలన అందించిన జగన్ సంక్షేమ పాలనకు ఎక్కడ చూసినా జనం జేజేలు పలుకుతున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల హృదయాలలో సీఎం జగన్ ఉన్నారన్నారు. ఎన్నికల హామీల అమలులో సీఎం జగన్ దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టోను అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. టీడీపీ మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదన్నారు. ప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాలంటే మరోమారు జగన్‌ను సీఎంను చేయాలని వారు కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని మిథున్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడు బసిరెడ్డి సిద్దారెడ్డి, మండల బీసీ నాయకుడు పల్లపు రమేష్, సింగిల్ విండో అధ్యక్షుడు బసిరెడ్డి సుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అమరనాథరెడ్డి, దివాన్, కౌన్సిలర్లు కసిరెడ్డి వెంకటనరసింహారెడ్డి, చంద్రశేఖర్, మాధవరం రమేష్ రెడ్డి, సైకం రమేష్ రెడ్డి, యర్ర బయన్న, హరినాథ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నల్లబయన్న, అమర తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కుటుంబానికి కిరణ్ వెన్నుపోటు



గుర్రంకొండ మండలం చెర్లోపల్లె బహిరంగసభలో మాట్లాడుతున్న రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

- ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేయమని చెప్పే ధైర్యం ఉందా
- రాష్ట్రాన్ని విడగొట్టిన పాపం కిరణ్‌కుమార్‌రెడ్డిదే
- సత్యసాయిబాబా డబ్బులు, బంగారం దోచుకోలేదా కిరణ్?
- రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

గుర్రంకొండ: రాజకీయాల్లో నిలువ నీడనిచ్చిన వైఎస్సార్ కుటుంబానికి వెన్నుపొడిచింది కిరణ్‌కుమార్‌రెడ్డేనని రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. బుధవారం అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం చెర్లోపల్లెలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక దర్గాసమీపంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాజకీయంగా కిరణ్‌కుమార్‌రెడ్డికి నీడనిచ్చిన వైఎస్సార్ కటుంబానికి చెందిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని 16 నెలల పాటు జైల్లో పెట్టించి వెన్నుపోటు పొడిచిన ఘనత కిరణ్‌కుమార్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మోదీ, అమిత్‌షా రాష్ట్రానికి వచ్చినప్పుడల్లా ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెబుతున్నారని అన్నారు. అలాంటి పార్టీ తరఫున పోటీ చేస్తూ ముస్లింలకు రిజర్వేషన్లు రద్దు చేయమని చెప్పే ధైర్యం కిరణ్‌కు, చంద్రబాబుకు, పవన్‌కల్యాణ్‌కు ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని చేతులారా విడిగొట్టిన పాపం కిరణ్‌కుమార్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పుట్టపర్తి సాయిబాబా చనిపోయినా పదిరోజులపాటు బతికే ఉన్నాడని నమ్మించి లారీల్లో బంగారం, డబ్బులు బెంగళూరుకు తరలించింది కిరణ్‌కుమార్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. కాదు అని దేవుడి ఎదుట ప్రమాణం చేయగలవా అని సవాల్ విసిరారు. 2014లో హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా పదేళ్ల పాటు అవకాశం ఉన్నా ఓటుకు నోటు కేసులో చిక్కుకొని చంద్రబాబు రాత్రికి రాత్రే ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి మనకు రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విడగొట్టి, మనకు నీడలేకుండా కిరణ్ కుమార్‌రెడ్డి చేశారని అన్నారు. ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు రాష్ట్రానికి, ప్రజలకు ద్రోహం చేసి ఇద్దరూ ఇద్దరే అని పించుకొన్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు బూటకపు హామీలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. 2014 ఎన్నికల్లో కిషోర్‌ను ఎర్రచందనం స్మగ్లర్, మరో వీరప్పన్ అని విమర్శించిన చంద్రబాబు నేడు అదే కిషోర్‌కుమార్‌రెడ్డికి ఎలా టికెట్ ఇచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని విడగొట్టి, జగన్‌ను జైల్లో పెట్టిస్తానని సోనియాగాంధీకి ముందే హామీ ఇచ్చింది కిరణ్ కాదా అని ప్రశ్నించారు. కిరణ్‌కుమార్ రెడ్డి వల్లనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిందన్నారు. కుట్రలు చేసి జగన్‌ను జైల్లోపెట్టించిన కిరణ్‌కుమార్ రెడ్డి మతతత్వ పార్టీ తరపున పోటీచేస్తున్నందున మైనార్టీలు ఓట్ల రూపంలో బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ రెడ్డెమ్మ, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రవినాయక్, జెడ్పీటీసీ సమీన్ ముక్తియార్, మండల ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నక్కాచంద్రశేఖర్, మండల సచివాలయాల కన్వీనర్ నాగేంద్ర, వైస్ ఎంపీపీ కరుణాకర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, మాజీ ఎంపీపీ జమీర్, రెడ్డెమ్మకొండ చైర్మన్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

కారు అదుపుతప్పి ఇద్దరికి గాయాలు


ప్రమాదానికి గురైన కారు

కలకడ : ప్రమాదవశాత్తూ బుధవారం ఓ కారు అదుపు తప్పి ఇద్దరికి గాయలయ్యాయి. మండలంలోని గుర్రంకొండ రోడ్డు నుంచి కలకడ వైపు వస్తున్న కారు అదుపుతప్పి.. కలకడ కొత్త పల్లె గ్రామంలో రోడ్డు ప్రక్కన ఉన్న ఓ ఇంటిని ఢీకొంది. కారు నుజ్జు నుజ్జు కాగా అందులో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. గాయపడిన వారి ఆచూకీ తెలియరాలేదు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒకరికి గాయాలు

కలికిరి : ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు... వాల్మీకిపురం మండలం ఆరడమక గ్రామానికి చెందిన రంజిత్‌కుమార్‌రెడ్డి తన ద్విచక్ర వాహనంలో కలికిరి నుంచి కలకడ రోడ్డు కొత్తగజ్జలవారిపల్లి వద్దనున్న పెట్రోలు బంకు వద్దకు వెళ్తున్నాడు. బంకు సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో రంజిత్ కుమార్‌రెడ్డికి గాయాలయ్యాయి. స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం తిరుపతికి రెఫర్ చేశారు.

చికిత్స పొందుతూ ఒకరు మృతి


వెంకటరమణ (ఫైల్)

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని మద్దిరేవుల పంచాయతీన ఈడిగపల్లెకు చెందిన తుమ్మల వెంకటరమణ (32) తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడు వెంకటరమణ మంగళవారం రాత్రి ఈడిగపల్లె నుంచి బైకులో లక్కిరెడ్డిపల్లెకు వస్తుండగా ప్రమాదశాత్తూ కిందపడి తలకు గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ వెంకటరమణ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు బంధువులు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

దాడిలో నలుగురికి తీవ్ర గాయాలు


దాడిలో గాయపడ్డ కటారి నరసింహులు

ఓబులవారిపల్లె : మండలంలోని బాలిరెడ్డిపల్లి గ్రామంలో కటారి నరసింహులు వర్గంపై అదే గ్రామానికి చెందిన నాగార్జున వర్గం దాడి చేయడంతో నరసింహులుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. కటారి నరసింహులు, నాగార్జున మధ్య చాలా ఏళ్లుగా భూ వివాదం నడుస్తోంది. గతంలో పోలీసులు ఇరువర్గాలకు సర్దిచెప్పారు. సోమవారం నాగార్జునకు చెందిన పొలంలో పశువులను తోలడంతో ఇద్దరి మధ్య గొడవ ప్రారంభమైంది. నాగార్జున, పెంచలయ్య, దారా నరసింహులు కలిసి కటారి నరసింహులు, మణి, లక్ష్మీదేవి, రెడ్డన్నలపై దాడి చేశారు. దీంతో నరసింహులు వర్గానికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

అకాల వర్షం.. అపార నష్టం

- నేల వాలిన అరటి, బొప్పాయి, టమాటా, అరకొర మామిడి దిగుబడి నేలపాలు
- కొత్తకోట, కురబలకోటలో దెబ్బతిన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్‌లు
- నష్టపరిహారం అంచనాల్లో అధికారులు

రాయచోటి : అకాల వర్షాలు అన్నమయ్య జిల్లాలో అపార నష్టాన్ని, కష్టాన్ని తెచ్చి పెట్టాయి. జిల్లా వ్యాప్తంగా మంగళవారం రాత్రి కురిసిన బలమైన ఈదురు గాలులతో కూడిన వానకు పంటలు దెబ్బతిన్నాయి. సోమవారం రాత్రి కూడా జిల్లాలోని మదనపల్లి, పీలేరు, రాజంపేట నియోజకవర్గాల్లో అక్కడక్కడా వర్షాలు కురిశాయి. మంగళవారం రాత్రి బలమైన ఈదురు గాలుల కారణంగా రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంతాలలో అరటి, బొప్పాయి పంటలు వెయ్యి ఎకరాలలో నేలవాలి అపార నష్టాన్ని కల్గించాయి. రాయచోటి, పీలేరు, వాల్మీకిపురం, రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంతాలలో అరకొర దిగుబడితో ఉన్న మామిడి కాయలు కాస్త రాలిపోయి మామిడి రైతులకు గుండె కోతను మిగిల్చాయి. పంటలు చేతికందే సమయంలో బలమైన ఈదురు గాలులతో కూడిన వానలకు నష్టపోవడంతో రైతులు కంటతడి పెట్టారు. జిల్లాలో దిగుబడి దశలో ఉన్న అరటి, బొప్పాయి వేల ఎకరాలలో నిమ్మనపల్లి, గుర్రంకొండ, కురబలకోట ప్రాంతాలలో దెబ్బతినింది. అలాగే టమాటా పంట రెండు వందల ఎకరాలలో అధికంగా దెబ్బతిన్నట్లు రైతులు వాపోతున్నారు. బి.కొత్తకోట, కురబలకోట మండలాల పరిధిలో పలు గ్రామాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. కురబలకోట మండల పరిధిలో ఆరు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. మరిన్ని విద్యుత్ స్తంభాలు నేలకూలినట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. దీంతో విద్యుత్ సరఫరా ఆయా గ్రామాలలో నిలిచిపోయింది. కరెంటు సరఫరాను పునరుద్ధరించేందుకు అధికారులు, సిబ్బంది తీవ్రంగా శ్రమించారు.


లక్కిరెడ్డిపల్లె మండల పరిధిలో ఈదురు గాలులకు నేలరాలిన మామిడి కాయలు

ఉక్కపోతకు విరామం...

40 నుంచి 45 డిగ్రీల వేడితో భగభగమన్న ఉక్కపోత వాతావరణానికి మంగళవారం రాత్రి కురిసిన వర్షం కాస్త విరామాన్ని ఇచ్చింది. బలమైన ఈదురు గాలుల తోపాటు జిల్లా వ్యాప్తంగా వర్షపు జల్లులు కురవడంతో ఉడికిపోతున్న జనానికి చల్లటి ఊపిరి పోసినట్లయింది. బుధవారం మధ్యాహ్నం ఎండ తీవ్రత ఉన్నప్పటికీ గాలిలో తేమ, ఆకాశంలో మబ్బులు ఉండటంతో గత నెలరోజుల నుండి వేడిమి భరిస్తూ వచ్చిన జిల్లా వాసులకు కాస్త ఉపశమనం లభించింది.


గాదెల కొత్తపల్లి గ్రామంలో గాలి, వానకు నేలకొరిగిన రమణారెడ్డికి చెందిన అరటి చెట్లు

మంగళవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా నమోదైన వర్షపాతం వివరాలు (మిల్లీ మీటర్లలో)

గాలివీడు 5.4 మిల్లీ మీటర్లు, చిన్నమండెం 10.0, సంబేపల్లె 12.4, టి సుండుపల్లి 42, రాయచోటి 29.4, లక్కిరెడ్డిపల్లి 7.0, రామాపురం 60.2, వీరబల్లి 61.4, పెనగలూరు 32.0, చిట్వేలి 21.0, రాజంపేట 49.0, పుల్లంపేట 38.0 మిల్లీ మీటర్లు నమోదైంది. ఓబులవారిపల్లెలో 26.8 మిల్లీ మీటర్లు, కోడూరు 50.2, ములకల చెరువు 49.4, తంబళ్లపల్లి 27.8 , పెద్దమండ్యం 39.2, గుర్రంకొండ 11.0, కలకడ 32.8 , కంభంవారిపల్లి 57.2, పీలేరు 41.6, కలికిరి 21.4, వాల్మీకిపురం 24.2, కురబలకోట 33.6, పెద్దతిప్ప సముద్రం 45.2, బి కొత్తకోట 81, మదనపల్లి 114, నిమ్మనపల్లి 31.2, రామసముద్రం 47.8 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది.

ఓబులవారిపల్లెలో 50 ఎకరాల్లో నష్టం

ఓబులవారిపల్లె : మండలంలో బుధవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి గాలులు తోడవడంతో అరటిచెట్లు నేలకొరిగాయి. వై.కోట, గాదెల కొత్తపల్లి గ్రామాలలో దాదాపు 50 ఎకరాల్లో అరటిచెట్లు నేల కూలాయి. దాదాపు 60 లక్షల రూపాయలు పంట నష్టం వాటిల్లింది. గాదెల కొత్తపల్లి గ్రామంలో రమణారెడ్డికి చెందిన 2.50 ఎకరాలు అరటిచెట్లు పూర్తిగా నేలకొరిగాయి. మండలంలో 26.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు డిప్యూటీ తహసీల్దార్ పీర్ మున్నీ తెలిపారు.

పంట నష్టాన్ని పరిశీలించిన వ్యవసాయ సలహామండలి చైర్మన్

రైల్వేకోడూరు అర్బన్ : భారీ వర్షం, ఈదురు గాలులకు దెబ్బతిన్న అరటి పంటలను బుధవారం జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి పరిశీలించారు. మండలంలోని శెట్టిగుంట, ఉప్పరపల్లె, మాధవరంపోడు, రాఘవరాజుపురం, అనంతరాజుపేట ప్రాంతాలలో పర్యటించి వ్యవసాయశాఖ, రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు.


అరటి తోటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి

రాజంపేట మండలంలో రూ. 4.83 కోట్లు నష్టం

– 483 ఎకరాల్లో నేలకొరిగిన అరటి

రాజంపేట రూరల్ : బుధవారం వేకువజామున వీచిన ఈదురుగాలులకు మండల పరిధిలోని ఆకేపాడు, మందపల్లి, హస్తవరం, పెద్దకారంపల్లి, మిట్టమీదపల్లి, పులపుత్తూరు, కూచివారిపల్లి, వరదయ్యగారిపల్లి, ఊటుకూ రు, రైతు భరోసా కేంద్రాల పరిధిలో 195 మంది రైతులకు చెందిన 483 ఎకరాలలో అరటిపంట నేలకొరిగింది. ఆకేపాడు ఆర్‌బీకే పరిదిలో 102 మంది రైతులకు గాను 252 ఎకరాలలో, మందపల్లి ఆర్‌బీకే పరిధిలో 14 మంది రైతులకు చెందిన 52 ఎకరాలలో, హస్తవరం ఆర్‌బీకే పరిధిలో 12 మంది రైతులకు చెందిన 36 ఎకరాలలో, పెద్దకారంపల్లి ఆర్‌బీకే పరిధిలో 17 మంది రైతులకు గాను 38 ఎకరాలలో, మిట్టమీదపల్లి ఆర్‌బీకే పరిధిలో 24 మంది రైతులకు గాను 42 ఎకరాలలో, పులపుత్తూరు ఆర్‌బీకే పరిధిలో 2 మంది రైతులకు గాను 10 ఎకరాలలో, కూచివారిపల్లి ఆర్‌బీకే పరిధిలో 10 మంది రైతులకు గాను 20 ఎకరాలలో, వరదయ్యగారిపల్లి ఆర్‌బీకే పరిధిలో 5 మంది రైతులకు గాను 21 ఎకరాలలో, ఊటుకూరు ఆర్‌బీకే పరిధిలో నలుగురు రైతులకు చెందిన 12 ఎకరాలలో అరటి పంట నేలకొరిగింది. దాదాపు రూ. 4.83 కోట్లు నష్టం వాటిల్లినట్లు ఉద్యాన అధికారి జె.సురేష్ బాబు తెలిపారు.


ఆకేపాడు పరిధిలో నేలకొరిగిన అరటి

వేలంపాటల నిలిపివేత

కొనుగోళ్లు నిలిపివేసిన వ్యాపారులు

మదనపల్లె : టమాటా మార్కెట్‌లో బుధవారం వేలం పాటలు నిలిచిపోయాయి. మదనపల్లె లారీ అసోసియేషన్ సభ్యులు టమాటా లోడింగ్‌కు వచ్చిన ఇతర ప్రాంతాల లారీలను మార్కెట్ లోపలకు రాకుండా అడ్డుకోవడంతో వివాదం మొదలైంది. దీంతో వ్యాపారులు వేలంపాటల్లో పాల్గొనలేదు. ఉదయం 8.30 గంటలకు ప్రారంభం కావాల్సిన వేలం పాటలు మధ్యాహ్నం.2.45 గంటల వరకు ప్రారంభం కాలేదు. వేలం పూర్తి చేస్తే స్వగ్రామాలకు వెళ్లేందుకు వేచిచూస్తున్న రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధరలు, పంట దిగుబడులు లేక నష్టాల్లో కూరుకుపోయిన తమను ఇబ్బందులకు గురిచేయడమేంటని ఆగ్రహించి టమాటాలు రోడ్డుపై పారవేసి నిరసన తెలిపారు. దీంతో రోడ్డుపై ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... మదనపల్లె టమాటా మార్కెట్‌లో యూనియన్, అసోసియేషన్‌ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసోసియేషన్‌ల ఆధిపత్యంలోనే నడుస్తూ, రైతులను నిలువునా దోపిడీకి గురిచేస్తున్నారని వాపోయారు. ఇతర ప్రాంతాల లారీలు రాకూడదని ,చెప్పేందుకు వారికి ఏం సంబంధం ఉందని నిలదీశారు. మార్కెట్ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తున్న లారీ అసోసియేషన్ నాయకులు, మండీ యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు.మార్కెట్‌కమిటీ సెక్రటరీ అభిలాష్ వివరణ ఇస్తూ... లారీ అసోసియేషన్ సభ్యులు, మండీ యజమానులతో చర్చలు జరిపి ఎట్టకేలకు సమస్య పరిష్కారానికి కృషి చేశామన్నారు.


మార్కెట్‌యార్డు ఎదుట రోడ్డుపై టమాటాలు పోసి నిరసన తెలుపుతున్న రైతులు

చంద్రబాబును నమ్మితే పథకాలు గల్లంతు

ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : టీడీపీ అధినేత చంద్రబాబును నమ్మి ఓటేస్తే సంక్షేమ పథకాలు గల్లంతవుతాయని, అభివృద్ధి, సంక్షేమం కోసం అందరూ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి వారి ప్రగతికి ప్రతి రూపంగా నిలిచారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపిలు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలని, కూటమి నేతల మాటలను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు. అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి ఓట్లు వేసి జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డి, పాటూరు శ్రీనివాసులరెడ్డి, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, ఎల్‌వి.మోహన్‌రెడ్డి, రత్నాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కొరముట్ల శ్రీనివాసులు

30 మద్యం బాటిళ్లు స్వాధీనం

ఓబులవారిపల్లె : మండలంలోని నూకనపల్లి గ్రామంలో మద్యం తరలిస్తున్న టీడీపీ నాయకుడు ఆర్.భరత్‌కుమార్ రెడ్డిని బుధవారంఅదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ చిన్న పెద్దయ్య తెలిపారు. స్పెషల్ టీమ్ అధికారులు తనిఖీలు చేయగా భరత్ కుమార్ రెడ్డి కారులో 31 మద్యం సీసాలు తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. కారు, మద్యం సీసాలు సీజ్ చేశామని, కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్‌ఐ చిన్న పెద్దయ్య తెలిపారు.

మెడికల్ దుకాణంలో చోరీకి యత్నం

– దొంగకు దేహశుద్ధి చేసిన గ్రామస్తులు


చోరీ చేస్తూ పట్టుబడిన దొంగ

గుర్రంకొండ : పట్టపగలే మెడికల్ స్టోర్‌లో దొంగలు చోరికి విఫలయత్నం చేశారు. గ్రామస్తులు పట్టుకొని దేహశుద్ధి చేశారు. గుర్రంకొండ బస్టాండులో నాగరాజ మెడికల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. బుధవారం భోజనానికి వెళ్లే సమయంలో షట్టర్ దించి తాళాలు వేయకుండా వెళ్లిపోయాడు. బస్టాండులో సంచరించే దొంగల ముఠా సభ్యులు ఇది గమనించారు. ఇద్దరు దుకాణం షట్టర్ తెరిచి లోపలికి వెళ్లగా, మరొకరు బయట కాపలా ఉన్నారు. ఇది గమనించిన స్థానికులు దుకాణం వైపు వస్తుండడంతో బయట ఉన్న వ్యక్తి పరారయ్యాడు. స్థానికులు లోపల ఉన్న దొంగలను పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు సమాచారం అందించారు. సిబ్బంది వచ్చి దొంగలను స్టేషన్‌కు తరలించారు.

ఊటుకూరును భక్త కన్నప్ప జన్మస్థలంగా గుర్తించాలి

శ్రీకాళహస్తి ఈఓకు భక్తుల వినతి

రాజంపేట రూరల్ : ఊటుకూరును భక్త కన్నప్ప జన్మ స్థలంగా గుర్తించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు నాగా పృథ్వీపతిరెడ్డి, ఆర్ శ్రీనివాస రాజు, సుబ్బరాజు శ్రీకాళహస్తి దేవస్థానం ఈఓ ఎస్‌వీ నాగేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ ఎస్.ఈశ్వరయ్యలకు బుధవారం వినతి పత్రం అందజేశారు. మండలంలోని ఊటుకూరులో శివాలయాన్ని ఈవో సందర్శించారు. ముందుగా నాగలింగేశ్వర స్వామికి పూజలు చేశారు. తదనంతరం పట్టు వస్త్రాలు, పూల హారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఊటుకూరును భక్త కన్నప్ప జన్మస్థలంగా ప్రభుత్వం గుర్తించి శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలో ఏటా ఉత్సవాలు నిర్వహించాలని కోరారు. ఊటుకూరులో భక్త కన్నప్ప దేవాలయం నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం ఈఈ నూకా రత్నమ్మ, డిప్యూటీ ఈఓ ఏకాంబరం, ఏఈలు మల్లికార్జునప్రసాద్, క్రిష్ణ కుమార్, వేణుగోపాల్, ఏఈఓ ఏకే ధనపాల్, తదితరులు పాల్గొన్నారు.


భక్త కన్నప్ప విగ్రహం తిలకిస్తున్న ఈఓ నాగేశ్వరరావు, తదితరులు

విద్యుత్ తీగ తగిలి యువకుడికి గాయాలు

వీరబల్లె(రాయచోటి టౌన్) : విద్యుత్ తీగ తగిలి శంకరయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని వంగిమళ్ల గ్రామం పెద్ద హరిజనవాడకు చెందిన శంకరయ్యకు విద్యుత్ తీగ తగిలి గాయాలపాలయ్యాడు. ఆయన ఇంటి సమీపంలో 11 కేవీ విద్యుత్ స్తంభానికి డిష్ వైర్ అమర్చారు. ఎండకు వైర్ కరిగి నేలపై పడింది. దానిని పక్కకు లాగేందుకు శంకరయ్య ప్రయత్నించాడు. దీంతో షాక్ తగిలి గాయాలయ్యాయి. 108 ద్వారా రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇక్కడ విద్యుత్ షాక్‌తో రెండు కుక్కలు మృతి చెందాయి. బాధితుడికి భార్య, కుమార్తె ఉన్నారు. భార్య నిండు గర్భిణి కావడం.. విలపించడం స్థానికులను కలచివేసింది.

అక్రమ మద్యం తరలింపుపై నిఘా

పీలేరు : అక్రమ మద్యం తరలింపుపై నిఘా పెంచామని రాయలసీమ జోన్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో డిప్యూటీ కమిషనర్ టి.విజయశేఖర్ అన్నారు. స్థానిక సెబ్ కార్యాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం చిత్తూరు రోడ్డు మార్గంలో చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండెక్ట్, సెబ్ అధికారులు పాటించాల్సిన నియమ నిబంధనల గురించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెబ్ సీఐ శ్యాంప్రసాద్, ఎస్‌ఐ లక్ష్మీనరసయ్య, సిబ్బంది యోగానంద, గిరిబాబు, సుధాకర, సురేష్, రమేష్, జయభాను, గంగా మహేశ్వరి పాల్గొన్నారు.

ఐఎఫ్‌ఎస్ పరీక్షలో కృష్ణ శ్రీవాస్తవకు 52వ ర్యాంకు


శ్రీకృష్ణవాస్తవ

నందలూరు(రాజంపేట): బుధవారం విడుదలైన ఐఎఫ్‌ఎస్ (ఇండియన్ ఫారెస్టు సర్వీసెస్) ఫలితాల్లో నందలూరు మండల నాగిరెడ్డిపల్లె అర్బన్ పరిధిలోని గొల్లపల్లెకు చెందిన గొబ్బిళ్ల కృష్ణ శ్రీవాస్తవ జాతీయ స్థాయిలో 52వ ర్యాంకు సాధించారు. రెండు వారాల క్రితం విడుదలైన సివిల్స్‌లో కూడా శ్రీవాస్తవ 444వ ర్యాంకు సాధించాడు. 2023లో గ్రూప్–1లో జిల్లా రిజిస్ట్రార్‌గా ఎంపికయ్యారు.

భార్యపై భర్త కత్తితో దాడి

మదనపల్లె : భార్యపై భర్త కత్తితో దాడికి పాల్పడిన సంఘటన బుధవారం జరిగింది. ప్రకాశం జిల్లా, పామూరు, బట్లగూడూరుకు చెందిన పి.శిరీష(25)కు నెల్లూరు గరిమాను పెంటకు చెందిన మధుతో పదేళ్ల కిందట వివాహమైంది. ఏడేళ్ల కిందట మదనపల్లె పట్టణానికి వచ్చి పప్పిరెడ్డి గారిపల్లెలోని షటిల్ కోర్ట్ సమీపంలో నివాసముంటున్నారు. మధు భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తుండగా శిరీష కూలి పనులకు వెళుతుంది.వీరికి నవదీప్(7), నందకుమార్(6) సంతానం. ఇటీవల భార్యపై అనుమానంతో మధు తొడవపడేవారు. బుధవారం మధు పనులకు వెళ్లి అనంతరం ఇంటికి రాగా, భార్య మరో వ్యక్తితో సన్నిహితంగా ఉండటాన్ని గమనించి ఆగ్రహానికి లోనై ఆమెపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. తీవ్ర గాయాలైన ఆమెను ఆస్పత్రికి తరలించారు. మరొకరితో సన్నిహితంగా ఉన్నందునే దాడి చేసినట్లు స్థానికులు పోలీసులకు తెలిపారు.